పార్లమెంట్ ఎన్నికల్లో పారదర్శకంగా పనిచేయాలి

సుబేదారి, మార్చి 7 : పార్లమెంట్ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వర్తించాలని సీపీ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులకు సూచించారు. గురువారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో శిక్షణ నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారి, ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్ పాల్గొన్నారు.

గ్రూప్-1 ఉచిత శిక్షణకు గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, మార్చి 7 : గ్రూప్-1 ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఈ నెల 12 వరకు పొడిగించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎంపీవీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తులను హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో అందజేయాలని ఆయన కోరారు. వివరాలకు 0870-2571192, 040-24071178, 040-27077929 ద్వారా సంప్రదించాలని కోరారు.

ఉచిత శిక్షణకు నేటి నుంచి హాల్‌టికెట్లు

హనుమకొండ చౌరస్తా, మార్చి 7 : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా ఐదు మాసాల పాటు వివిధ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారు tsstudycircle.co.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి నిర్మల, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సంచాలకులు కొంగర జగన్‌మోహన్ తెలిపారు. ఆర్ట్స్ కాలేజీలో ఈ నెల 10న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేశ్

హనుమకొండ చౌరస్తా, మార్చి 7 : మహిళల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి అని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ.. మహిళల సేవలు విలువ కట్టలేనివని, ఆంక్షలు లేనప్పుడే ఎదుగుదల సాధ్యమన్నారు. విశ్రాంత తెలుగు ఆచార్యులు కాత్యాయనీ విద్మహే మాట్లాడుతూ.. మహిళ జ్ఞానవంతురాలు అయినప్పుడే ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు. మహిళా అధ్యయన కేంద్ర సంచాలకులు దీపాజ్యోతి వేదన, యాంటీ సెక్సువల్ హెరాజ్‌మెంట్ సెల్ సంచాలకులు మేఘనారావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S. No. 287 of 2023
Between :
Kanjarla Narasimha Murthy ... Plaintiff
AND
Narmeta Ilaiah ... Defendant
To
Def : Narmeta Ilaiah, S/o. Sammaiah, Age : about 50 Yrs, Occ: Professor, R/o H.No. L-9 Quarters, Kakatiya University, Hanumakonda City & District.
Please take notice that the plaintiff has filed the above suit for Recovery of Money covered under the promissory note Dt. 20-07-2022. The above case is posted 02-04-2024 for your appearance. Therefore you are hereby directed to appear before the Hon'ble court on 02-04-2024 at 10:30 A.M. falling which the matter will be decided in your absence.
//BY THE ORDER OF THE COURT//
P. KEERTHI TEJA REDDY,
Advocate,
H.No. 31-3-769, Parimala Colony
Waddepally, Hanamkonda, Warangal.

సమ్మేళ నానికి ఏర్పాట్లు పూర్తి

హనుమకొండ, మార్చి 7 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5.30 నుంచి తెల్లవారుజామున 4గంటల వరకు సాంస్కృతిక సమ్మేళనం ఉంటుందన్నారు. అనంతరం సభాస్థలిలో ఏర్పాట్లను ఇండస్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, రాకేశ్‌రెడ్డి పరిశీలించారు. కార్పొరేటర్లు రవినాయక్, రాములు, కార్యక్రమ ఇన్‌చార్జి అభిషేక్, దీపక్, భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

HDFC BANK We understand your world
HDFC బ్యాంక్ లిమిటెడ్
శాఖ కార్యాలయం: డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500016.
మొబైల్ : +91-9550038824
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద
దిగువ వారికి,
1. ముక్కెర యతీష్ తండ్రి సూర్యనారాయణ ముక్కెర, 6-21, మొగిలిచెర్ల, గీసుగొండ మండలం, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506006.
2. సూర్యనారాయణ ముక్కెర తండ్రి ముక్కెర ఎల్లయ్య, 6-21, మొగిలిచెర్ల, గీసుగొండ మండలం, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506006.
3. సంతోష ముక్కెర భర్త సూర్యనారాయణ ముక్కెర, 6-21, మొగిలిచెర్ల, గీసుగొండ మండలం, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506006.
డియర్ సర్/ మేడమ్,
HDFC బ్యాంక్ లిమిటెడ్‌నే మీకు మంజూరు చేసిన ప్రాపర్టీ అకౌంట్ నం.83158209 తేదీ: 07.05.2018కి సంబంధించి లోన్ నిమిత్తం భవిష్యత్ వడ్డీతో 27.02.2024 నాటికి బ్యాంక్‌కు రూ.45,98,383/- (నలభై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)ల మొత్తం బకాయి ఉన్నది. మేము పలుసార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ, మీ ఖాతాలో బకాయి మొత్తం నిమిత్తం మీరు ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు, అది బ్యాంక్ బకాయిలు తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైన కారణంగా RBI మార్గదర్శకాల ప్రకారం 06.11.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తన అధికారాలు వినియోగించుకుంటూ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో సదరు రుణ మొత్తం రూ.45,98,383/- (నలభై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)ను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ పైన తెలిపిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 28.02.2024 తేదిగల నోటీసును జారీచేసారు. విఫలమైనలో దిగువ షెడ్యూల్ ఆస్తిపై బ్యాంక్ పేరున మీరు కల్పించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సహా పై చట్టంలో సెక్షన్ 13(4) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.
(స్థిరాస్తి షెడ్యూలు) ఆస్తి షెడ్యూలు: 1: 1) వరంగల్ జిల్లా- 506006, హనుమకొండ మండలం, ఎనుమాముల గ్రామం వద్ద గల సర్వే నం. 252లోని 658.47 చ.గజాలు లేదా 550.54 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి, మున్సిపల్ ఇ.నం. 46-5-900 గల ఆర్‌సీసీ. కమర్షియల్ షట్టర్స్ యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ ద్వారా తనఖా చేయబడినది. సరిహద్దులు: తూర్పు: 100"-00' వెడల్పు రోడ్, పశ్చిమం: ముక్కెర సంతోష ప్లాట్, ఉత్తరం: ఎం.ఎ. రహీం ప్లాట్, దక్షిణం: 40"-00' వెడల్పు రోడ్. ఆస్తి షెడ్యూలు : 2: వరంగల్ జిల్లా- 506006, హనుమకొండ మండలం, ఎనుమాముల గ్రామం వద్ద గల సర్వే నం. 252లోని 488.88 చ.గజాలు లేదా 408.75 చ.మీటర్ల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్ యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ ద్వారా తనఖా చేయబడినది. సరిహద్దులు: తూర్పు: ముక్కెర సంతోష ప్లాట్, పశ్చిమం: 40"-00' వెడల్పు రోడ్, ఉత్తరం: ఫరీద బేగం ప్లాట్, దక్షిణం: 40"-00' వెడల్పు రోడ్.
మీరు వాస్తవంగా నివసిస్తున్న/ వ్యాపారం నిర్వహిస్తున్న/ స్వప్రయోజన పనులు నిర్వహించే చిరునామాలో మీకు పంపిన 28.02.2024 తేదీగల నోటీసు "అందజేయబడి/ అందజేయబడకుండా" వాపసు వచ్చినందున ఈ నోటీసు ప్రచురించుట మాకు తప్పనిసరి అయినది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీరు ఇందుమూలంగా కోరబడుచున్నారు. విఫలమైనచో పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. పై చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా మీరు బదిలీచేయరాదని కూడా మీకు తెలియజేయడమైనది.
ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 07.03.2024 HDFC బ్యాంక్ లిమిటెడ్

ఫారం నం. URC-2
చట్టంలోని చాప్టర్ XXI లో పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన [కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374 (b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1) కు అనుగుణంగా]
1. కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 366లో సబ్-సెక్షన్ (2) నమనురించి CRC వద్ద రిజిస్ట్రార్‌కి, మాంగళ్య షాపింగ్ మాల్ అనే భాగస్వామ్య సంస్థ, కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXIలో పార్ట్-I క్రింద రిజిస్టర్ కావచ్చునని, దరఖాస్తు చేసేందుకు ప్రతిపాదించబడినదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
2. ప్రతిపాదించబడిన కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి :
a. అన్ని రకాల అప్పరెల్స్, డ్రెస్‌లు, క్లాత్స్, బొటిఫిట్స్, గార్మెంట్స్, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్, యార్న్, ఫైబర్స్, గార్మెంట్స్ కవరింగ్స్, హోసరీ & సిల్క్ వంటి వాటిలో క్రయ, విక్రయం, దిగుమతి, మర్చండైజర్స్, ట్రేడర్స్, కోఆర్డినేటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు/లేదా ఇతరత్రా వ్యాపారం లేదా అన్ని రకాల మరియు విధముల మరియు అన్ని ఫైబర్స్, సింథటిక్ ఆర్టిఫిషియల్ & నేచురల్ ఫైబర్స్, యైలాన్, రేయన్, జూట్ మరియు ఏదైన ఇతర ఫైబర్స్ లేదా ఫైబర్ రకపు మెటీరియల్స్ టెక్స్‌టైల్స్ సబ్‌స్టెన్స్ సంబంధ ఉత్పత్తులు, ఉప- ఉత్పత్తులు మరియు సబ్‌స్టిట్యూట్స్ పైవన్నీ లేదా వాటిలో ఏదైనా దానికోసం మరియు అన్ని ఇతర ఉత్పత్తులు మరియు ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు యాక్సరీస్ యొక్క వర్తకవ్యాపారం నిర్వహించుట.
3. ప్రతిపాదించబడిన కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ఇం. నం. 1-8-609/1,2,3, కెబిఆర్ శాంతా ప్లాజా, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్ - 506001 వద్దగల కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మానేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్‌కోడ్ -122050 వారికి, దాని నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా తెలుపవచ్చును.
మాంగళ్య షాపింగ్ మాల్ (భాగస్వామ్య సంస్థ) తరపున
సం/- నమశివాయ కాసం భాగస్వామి | సం/- శివ ప్రసాద్ కాసం భాగస్వామి | సం/- పులూరు స్రవంతి భాగస్వామి | సం/- కాసం వాసంతి భాగస్వామి | సం/- కాసం కేదరినాథ్ భాగస్వామి | సం/- కాసం కల్పన భాగస్వామి
సం/- కాసం ధనలక్ష్మి భాగస్వామి | సం/- కాసం మల్లిభార్జున్ భాగస్వామి | సం/- పులూరు అరుణ్ భాగస్వామి | సం/- కాసం చిత్ర భాగస్వామి | సం/- పులూరు విజయలక్ష్మి భాగస్వామి | సం/- కాసం సాయికృష్ణ భాగస్వామి
తేది: 08-03-2024
ప్రదేశం: వరంగల్

కాంగ్రెస్ మోసాలను ఎండగడుతాం

- ఎల్ ఆర్ఎస్ ఉచితంగా చేయాల్సిందే..
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ సారయ్య

అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్, బస్వరాజు సారయ్య

హనుమకొండ, మార్చి 7 : అమలుకాని హామీలు, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హెచ్చరించారు. ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 2020లో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలు కొనుగోలు చేసిన భూమికి హక్కులు కల్పించేందుకు ఎల్ఆర్ఎస్‌ను ప్రవేశపెడితే, అప్పుడు ప్రజలను రెచ్చగొట్టి తాము అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పి ఇప్పుడు మాట మార్చరని ధ్వజమెత్తారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకొన్న 25 లక్షల 44 వేల మందిని తప్పుదోవ పట్టించారన్నారు. ఎల్ఆర్ఎస్‌ను విరమించుకోకపోతే దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజ్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, ఇమ్మడి లోహిత-రాజు, కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు ఉడుతల సారంగపాణి, నార్లగిరి రమేశ్, మట్టపల్లి రమేశ్, వేణు, సుంచు కృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు నయీముద్దీన్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, కుసుమ లక్ష్మీనారాయణ, కేశవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలి

కాజీపేట : మహాశివరాత్రి పండుగ సందర్భంగా శివాలయాల్లో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని దాస్యం సూచించారు. వడ్డేపల్లి ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. కార్పొరేటర్ ఎలకంటి రాములు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పరకాల, మార్చి 7 : కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరమని, రాబోయే రోజుల్లో ఈ పథకం ద్వారా రూ. 1,00,116తో పాటు తులం బంగారం అందిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాలల్లోని 69మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాల్లో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులను ఇస్తానన్నారు.

విద్యుత్ వెలుగుల్లో కాశీవిశ్వేశ్వరాలయం

కాశీవిశ్వేశ్వరాలయం ముస్తాబు

కాశీబుగ్గ, మార్చి 7: కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వస్వామి ఆలయం శివరాత్రికి ముస్తాబైంది. విద్యుద్దీపాల అలంకరణ, భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. అలాగే, కాశీబుగ్గ పురవీధుల్లో ప్రత్యేకంగా మైక్‌ల ద్వారా భక్తిగీతాలు ఆలపిస్తున్నారు. కాశీబుగ్గ జంక్షన్ నుంచి కాశీవిశ్వేశ్వర రంగనాథస్వామి ఆలయం వరకు విద్యుత్ దీపాలంకరణ, ఆలయం ఎదుట విద్యుద్దీపాలతో మల్లె పందిరి వేశారు. గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల విశేష పూజలు ఉంటాయని తెలిపారు.

మెట్టుగుట్టపై ఏర్పాట్లు పూర్తి

మడికొండ : మెట్టుగుట్టపై శివరాత్రి బ్రహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, ఈవో శేషుభారతి తెలిపారు. చలువ పందిళ్లు, బారికేడ్లు, తాగునీరు, అన్నదానం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈసారి వీఐపీ, డోనర్ పాసులను రద్దు చేసినట్లు చెప్పారు.

స్వామివారి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

ఘనంగా స్వామి వారి కల్యాణం

గిర్మాజీపేట, మార్చి 7: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణాన్ని ఈవో ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు కనుల పండువగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం దుర్గేశ్వరస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో పల్లకిసేవ, ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పనా నవీన్, సిబ్బంది వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం ఉత్సవ కమిటీ ఎన్నిక

శాయంపేట, మార్చి 7 : పెద్దకోడెపాక పురాతన శివాలయ ఉత్సవ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తడక ఈశ్వర్, చైర్మన్‌గా కోగిల సంపత్, వైస్ చైర్మన్‌గా అమ్మ అశోక్, ప్రధాన కార్యదర్శిగా కుక్కల గణేశ్, కోశాధికారిగా రేణిగుంట్ల శివ, కార్యదర్శిగా బజ్జూరి రాజేందర్ ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగే శివరాత్రి ఉత్సవాలకు కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిశోర్ ఝా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొంటారని కమిటీ తెలిపిం ది. సీఐ రంజిత్ కుమార్ పనులను పర్యవేక్షించారు.

వడ్డేపల్లి శివాలయంలో నాగు పాము ప్రత్యక్షం

కాజీపేట, మార్చి 7 : వడ్డేపల్లి ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం నాగుపాము ప్రత్యక్షమైంది. మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తుండగా గర్భగుడి ప్రాంగణంలో నాగుపాము కనిపించింది. కాగా, ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. మహా శివరాత్రి పండుగ సమయంలో స్వయంగా శివుడు గర్భగుడి ప్రాంగణంలో నాగుపాము రూపంలో ప్రత్యక్షం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

హనుమకొండ చౌరస్తా, మార్చి 7 : హనుమకొండ జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లు అవినీతిలో కూరుకుపోయాయని, వార్డెన్ల ఆకృత్యాలు తారాస్థాయికి చేరాయని, వెంటనే విచారణ జరపాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డిని కలిసి విద్యార్థి సంఘాలు వినతిపత్రం అందజేశారు.

ప్రజా ప్రతినిధులతో సమావేశం

హనుమకొండ, మార్చి 7 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల మార్పులు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, వివిధ పార్టీల ప్రతినిధులు రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మణి, రజినీకాంత్, లక్ష్మణ్, సయ్యద్ ఫైజుల్లా తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం : ఎర్రబెల్లి

మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పర్వతగిరి, మార్చి 7: మండల కేంద్రంలోని పర్వతాల శివాలయంలో శుక్రవారం శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. గురువారం వారు మండల కేంద్రంలోని ఎర్రబెల్లి ప్రాంగణంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. ఆలయంలో భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేత

హసన్‌పర్తి : బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ రూ. 2 లక్షల చెక్కు అందించారు. జయగిరికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పోగుల భిక్షపతి గత సంవత్సరం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతడి కుటుంబానికి పార్టీ తరపున ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును అందించారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు దాచేందుకు బీజేపీ కుట్ర

ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ, మార్చి 7 : ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన లావాదేవీలను దాచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎస్‌బీఐని కవచంగా ఉపయోగించుకుంటుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నక్కలగుట్ట స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్టోరల్ బాండ్ల పథకం ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న బీజేపీ నల్లధనం దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని వాడుకుంటున్నదని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్స్ డేటా కోసం గడువు పొడిగించాలని ఎస్‌బీఐ సుప్రీం కోర్టును కోరడం వెనుక అనేక అనుమానాలకు తావిస్తున్నదని విమర్శించారు. పేర్లు బయటపెట్టకుండా మోసం చేయడంలో ఎస్‌బీఐ బీజేపీ పార్టీతో కుమ్మక్కైందన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, మార్చి 7 : మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి కీర్తిని పెంచే స్త్రీ శక్తికి వందనమని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ ఇమ్మడి లోహిత-రాజు, దాస్యం రేవతి, కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి, నల్లా స్వరూపారాణి, మాజీ కార్పొరేటర్లు అరుణ, మణి, ప్రమీల, సరస్వతి, హైమావతి, దీప్తి, పూర్ణిమ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

పరకాల, మార్చి 7 : కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హనుమకొండలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ.. స్వార్థ రాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లిపోయిన వారితో నష్టమేమీ లేదన్నారు. పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దన్నారు. పార్టీ మారాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బెదిరింపులు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ప్రశాంతంగా రంజాన్ జరుపుకోవాలి

ఎమ్మెల్యేలు ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు

హనుమకొండ, మార్చి 7 : రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మసీదులు